# ఉత్సాహంగా హరితోత్సవం

**◆ పదేళ్లలో 24 శాతానికి అడవుల పెంపకం ★ అటవీశాఖ అధికారులకు కృతజ్ఞతలు ★ హరితోత్సవంలో పాల్గొన్న విప్ బాలరాజు**

అమ్రాబాద్, జూన్ 19 : ప్రత్యేక తెలంగాణ సాధన అనంతరం ముఖ్యమంత్రి కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ అడవుల అభివృద్ధిలో దేశంలోనే అగ్రస్థానంలో నిలిచిందని ఎన్నో అవార్డులను అందుకుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు అన్నారు. సోమవారం అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫారెస్ట్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన హరితోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆయన హాజరై మాట్లాడారు. అంతకముందు అటవీశాఖ అధికారుల గౌరవ వందనాన్ని స్వీకరించి సిబ్బందితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వారు అడవుల అభివృద్ధి, వన్యప్రాణుల సంరక్షణ చేపట్టిన చర్యలపై ఏర్పాటు చేసిన దృశ్యమాళిక వీక్షించి వివరాలు సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీఎం కేసీఆర్ మానసపుత్రిక హరితహార కార్యక్రమాన్ని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం వచ్చే నాటికి అడవులు 16.3 శాతం ఉన్న అడవులు 7.7 శాతం పెంచుకోగలిగామని ఇదంతా అటవీశాఖ సిబ్బంది, వారికి సహకరించిన ప్రజల విజయమని ఆయన అన్నారు. ప్రతిఒక్కరికీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎవరి పుట్టిన రోజు ఉన్న ప్రత్యేక రోజుల్లో మొక్కను నాటి సంరక్షిస్తే మనకు కావల్సిన 34 శాతం అడవులు సంపూర్ణంగా ఎంచుకోగలుగుతామని ఆయ న తెలిపారు. అమ్రాబాద్ టైగర్ రిజర్వు ఫా రెస్ట్ 8 ఏండ్లలో ఆసియా ఖండంలోనే అతిపెద్దపులుల అభయారణ్యంగా ఏర్పాటైందని ఆయన తెలిపారు.



అమ్రాబాద్‌లో మాట్లాడుతున్న జిల్లా అటవీశాఖాకారి



అచ్చంపేటలో మొక్కలు నాటుతున్న మున్సిపల్ చైర్మన్



సిద్దాపూర్ పోలీస్‌స్టేషన్‌లో మొక్కలు నాటుతున్న సిబ్బంది




అమ్రాబాద్ : సమావేశంలో మాట్లాడుతున్న విప్ గువ్వల

### పులుల ఘణనీయంగా పెరిగాయి జిల్లా అటవీశాఖ అధికారి

అమ్రాబాద్ టైగర్ రిజర్వు నామకరణం అయిన తరువాత వేగంగా అడవుల అభివృద్ధి అయిందన్నారు. నల్లమల ప్రాంతలో 2015-16లో పులుల సంఖ్య 7 ఉన్నది ప్రస్తుతం అది 30కి పెరిగిందన్నారు. హరితహారం కార్యక్రమంలో అటవీశాఖ స్వతాగ 6.9కోట్ల మొక్కలు జిల్లా వ్యాప్తంగా నాటిందని తెలిపారు. 5 ఏండ్లలో ఏటీఆర్‌లో అటవీ విస్తీర్ణం 43 చ.కి. పెరిగిందని తెలిపారు. నేల తేమ పరిరక్షణలో భాగంగా అటవీ ప్రాంతాల్లో 82 చెక్‌డ్యాంలు 161 మినీ పెర్కొలేషన్ ట్యాంకులు, 511 నీటి తొట్లు, 4500 రాతి కట్టడాలు నిర్మించామని ఆయన తెలిపారు. ఏటీఆర్ నాగర్‌కర్నూల్, నల్గొండ జిల్లాల్లో విస్తరించి ఉన్న నల్లమల అడవులు 2,611 చ.కి. మీటర్ల విస్తీర్ణంతో దేశంలోనే రెండో అతిపెద్ద పులుల అభయారణ్యంగా నిలిచిందని ఆయన తెలిపారు. కార్యక్రమంలో డీఎస్పీ కృష్ణకిషోర్, సర్పంచ్ శారద, వివిధ గ్రామాల సర్పంచులు శ్రీరామ్, పెద్దిరాజు, పదర జెడ్పీటీసీ రాంబాబు, ఆర్డీవో పాండు నాయక్, ఎంపీడీవో రామ్మోహన్, శంకర్, ఎఫ్‌డీవో విశాల్, రేంజ్ అధికారులు ఈశ్వర్, ప్రభాకర్, ఆదిత్య, సెక్షన్ అధికారులు ధర్మ, మల్లేశ్, పర్వతాలు, మధు, స్వప్న, బీట్ అధికారులు నాగేశ్, వెంకటేశ్, హన్మంతు, మధుసూదన్, జోత్స్న, ప్రజలు పాల్గొన్నారు.

### చెట్లే జీవనాధారం : విప్

ఉప్పునుంతల, జూన్ 19 : మానవళి మనుగడకు చెట్లే జీవనాధారమని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గువ్వల బాలరాజు పేర్కొన్నారు. సోమవారం దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా మండలంలోని ఈరటోనిపల్లి, సూర్యతండా గ్రామాల్లో హరితహారంలో భాగంగా మొక్కలను నాటారు. అనంతరం ఆయా గ్రామాల సర్పంచులు లింగమయ్య, బాలు నాయక్ అధ్యక్షతన నిర్వహించిన గ్రామ సభలో మాట్లాడారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్‌తరాలు దృష్టిలో ఉంచుకొని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా ప్రతిష్టాత్మకంగా హరితహారం కార్యక్రమం చేపట్టి రాష్ట్ర వ్యాప్తంగా 8 విడుతల్లో రూ.273.33 కోట్ల మొక్కలను నాటించారన్నారు.అదేవిధంగా కట్టమైసమ్మ వద్ద, అయ్యవారిపల్లి స్టేజీ వద్ద మైనార్టీ రెసిడెన్షియల్ పాఠశాల విద్యార్థులతో కలిసి మొక్కలను నాటారు. కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణ్‌రావు, జెడ్పీటీసీ ప్రతాప్‌రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్‌చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు రవీందర్‌రావు, కొరటికల్, లత్తీపూర్, ఫిరట్వాన్‌పల్లి సర్పంచులు రమేశ్ రెడ్డి, మల్లేశ్, శివ, ఎంపీటీసీ మల్లేశ్, వివిధ గ్రామాల నాయకులు ఈజీఎస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

### మురిసిన గ్రామాలు

అమ్రాబాద్, జూన్ 19 : దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా అమ్రాబాద్, పదర ఉమ్మడి మండలాల్లో హరితోత్సవ కార్యక్రమాన్ని మండల, గ్రామాధికారులు సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా హరితోత్సవంతో గ్రామాలు మొక్కలతో నిండి మురిసాయి. మండలాల్లోని అన్ని గ్రామాల్లో గ్రామ సర్పంచుల ఆధ్వర్యంలో పంచాయతీ ఆవరణలో మొక్కలు నాటారు. అదేవిధంగా అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో, పాఠశాలల్లో, దవాఖాన ఆవరణలో అధికారులు, ప్రజాప్రతినిధులు, ప్రజలు హరితోత్సవంలో భాగంగా మొక్కలు నాటారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాత గ్రామాలు అన్ని పచ్చదనాన్ని నింపుకొని కళకళలాడుతున్నాయని అధికారులు తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో రామ్మోహన్, ఎంపీవో వెంకటయ్య, వివిధ గ్రామాల సర్పంచులు శారద, శ్రీరాంనాయక్, పెద్దిరాజు, ప్రవీణ్, గీత అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితర సిబ్బంది పాల్గొన్నారు.

### అచ్చంపేటలో..

అచ్చంపేట, జూన్ 19 : దశాబ్ది ఉత్సవాలను పురస్కరించుకొని హరితోత్సవం ఊరూర పండుగలు నిర్వహించారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో మొక్కలు నాటారు. మున్సిపల్ ఆధ్వర్యంలో పట్టణంలోని రాజీవ్‌నగర్ కాలనీకి వెళ్లే రోడ్డుకు ఇరువైపులా మొక్కలు నాటారు. మున్సిపల్ చైర్మన్ నర్సింహగౌడ్ మొక్కలు నాటి నీళ్లు పోశారు. అనంతరం వారు మాట్లాడుతూ.. సీఎం కేసీఆర్ ముందుచూపుతో హరితహారం చేపట్టారన్నారు. కార్యక్రమంలో కమిషనర్ బలరాంనాయక్ కౌన్సిలర్లు సోమ్లానాయక్, మనోహర్‌ప్రసాద్, రమేశ్, గౌరీశంకర్, ఖాజాకుతుబుద్దీన్, లావణ్య, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

### మొక్కలు నాటిన పోలీసులు

అచ్చంపేట రూరల్, జూన్ 19 : మండలంలోని సిద్దాపూర్ పోలీస్ స్టేషన్, ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా హరితహారం కార్యక్రమంలో పోలీసులు మొక్కలు నాటారు. పచ్చదనం పరిశుభ్రత కార్యక్రమంలో ప్రతిఒక్కరూ పాలుపంచుకోవాలని మండల పంచాయతీ అధికారి వేంకటేశ్వర్లు అన్నారు. ఉపాధికూలీలతో పాటు, మహిళా సంఘాల సభ్యులతో కలిసి మొక్కలు నాటారు. కార్యక్రమంలో ఏపీవో పర్వతాలు, ఏఎస్సై వెంకట్‌రెడ్డి, సర్పంచ్ కవిత, పంచాయతీ కార్యదర్శి భీముడు, టీఏ మహేందర్, బాలస్వామి, ఫీల్డ్ అసిస్టెంట్ రమేశ్, వైద్యసిబ్బంది గ్రామస్థులు పాల్గొన్నారు.

## ఆపదలో ఆపన్నహస్తం సీఎం సహాయనిధి



సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తున్న ఎంపీ రాములు

అచ్చంపేట టౌన్, జూన్ 19 : నియోజకవర్గంలోని పలు మండలాలకు చెందిన వారికి సీఎంఆర్ఎఫ్ చెక్కులు ఎంపీ రాములు అందజేశారు. ఆదివారం రాత్రి ఆయన హైదరాబాద్‌లోని ఎంపీ క్యాంపు కార్యాలయంలో అచ్చంపేటలో గోకుల్‌నగర్ చెందిన లింగమ్మ రూ.48వేల చెక్కును అందజేశారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వంలో అందరికి అందుబాటులో వైద్యం అందుతుందని, ఇంటికి పెద్దన్నలా ముఖ్యమంత్రి కేసీఆర్ సీఎం ఆర్ఎఫ్ నుంచి వైద్య ఖర్చుల నిమిత్తం డబ్బులను చెక్కుల రూపంలో అందిస్తున్నారని తెలిపారు.

## బీసీలకు ఆర్థికసాయం గడువును పెంచాలి



డిప్యూటీ తాసీల్దార్‌కు వినతిపత్రం అందిస్తున్న నాయకులు

అచ్చంపేట రూరల్, జూన్ 19 : తెలంగాణ ప్రభుత్వం బీసీ కుల వృత్తులు చేసే వారికి అందించే లక్ష రూపాయాల రుణసాయం గడువును పొడిగించాలని సీపీఎం మండల కార్యదర్శి, ప్రజా సంఘాల ఐక్య వేదిక జిల్లా నాయకుడు మల్లేశ్ డిమాండ్ చేశారు. సోమవారం తాసీల్దార్ ల్దార్ కార్యాలయం ఎదుట లబ్ధిదారులతో ఆందోళన నిర్వహించి అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని డిప్యూటీ తాసీల్దార్ ఆశోక్‌కుమార్‌కు అందించారు. అనంతరం నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. ఇండ్ల స్థలాలు ఉన్న పేదలకు రూ.3లక్షల రుణ సదుపాయం కల్పించాలన్నారు. అర్హత కలిగిన కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులను మంజూరు చేయాలన్నారు. కార్యక్రమంలో నిర్మల, జ్యోతి, పార్వతమ్మ, సైదమ్మ, రజిత, పాల్గొన్నారు.

## సీసీ రోడ్డు పనులు ప్రారంభం



చెన్నంపల్లిలో సీసీ రోడ్డు పనులు ప్రారంభిస్తున్న జెడ్పీటీసీ రాంబాబు

అమ్రాబాద్, జూన్ 19 : పదర మండలంలోని చెన్నంపల్లి గ్రామంలో ఎమ్మెల్యే గువ్వల బాలరాజు నిధుల నుంచి రూ.20 లక్షలతో సీసీ రోడ్ల పనులను సోమవాం జెడ్పీటీసీ రాంబాబునాయక్ ప్రారంభించారు. కార్యక్రమంలో సర్పంచ్ బాలకిషన్, పాల్గొన్నారు.

## నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు



దుకాణంలో తనిఖీ చేస్తున్న వ్యవసాయాధికారి

లింగాల, జూన్ 19 : నాసిరకం విత్తనాలు విక్రయిస్తే చర్యలు తప్పవని మండల వ్యవసాయాధికారి నాగార్జునరెడ్డి అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ దుకాణాలను తనిఖీ చేసి స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఫర్టిలైజర్ దుకాణాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు విత్తనాలు, ఎరువులు విక్రయించాలన్నారు. ముఖ్యంగా రైతులు కొనుగోలు చేసే విత్తనాలు, ఎరువులకు రసీదులు తప్పనిసరిగా ఇవ్వాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఫర్టిలైజర్ దుకాణ యజమానులు శ్రీనివాసులు, భద్రునాయక్, తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు అప్రమత్తంగా ఉండాలి

**○ షీటీం సభ్యులు వెంకట్‌నాయక్**

అచ్చంపేట టౌన్, జూన్ 19 : మహిళలపై జరుగుతున్న నేరాలపై విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలని అని షీటీం సభ్యులు వెంకట్‌నాయక్ అన్నారు. ఎస్పీ మనోహర్, అడిషనల్ ఎస్పీ సీహెచ్ రామేశ్వర్‌ల ఆదేశాల మేరకు పట్టణంలోని ఆక్స్‌ఫర్డ్ స్కూల్‌లో సోమవారం విద్యార్థులకు షీటీం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహిళలు, విద్యార్థినులు జాగ్రత్తగా ఉండాలన్నారు. ప్రస్తుత సమాజంలో నిత్యం ఎక్కడో ఒకచోట ఆన్‌లైన్ మోసాలకు అమాయక ప్రజలు గురవుతున్నారని, అందుకు విద్యార్థులు చైతన్యవంతులు కావాలని సూచించారు. ముఖ్యంగా బ్యాంక్ ఆన్‌లైన్ మోసాలు చేస్తున్నారన్నారు. ఎ. అందుకు టోల్‌ఫ్రీ నెంబర్ 1930 కు డయల్ చేయాలని తెలిపారు. విద్యార్థులను వేధింపులకు గురిచేస్తే కఠినచర్యలు తప్పవని హెచ్చరించారు. 100,181 నెంబర్లకు సమాచారం ఇవ్వాలన్నారు. గంజాయి నిర్మూలనకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ శేఖర్, అధ్యాపక బృందం, షీటీం సభ్యుడు పాండు తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థినులకు అవగాహన కల్పిస్తున్న షీటీం సభ్యులు